

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పడుగుపాడు పంచాయతీకి రాష్ట్ర పురస్కారం



**కోవూరు,డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీకి విద్యుత్ పొదుపు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణ అంశంలో భాగంగా రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికైంది. ఈ మేరకు ఈ నెల 20వ తేదిన విజయవాడలో జరిగే విద్యుత్ శాఖ ప్రత్యేకకార యక్రమంలో పంచాయతీ పాలక వర్గం, అధికారులు ఈఅవార్డును అందుకోను న్నా రు.జిల్లాలోని ఏ పంచాయతీచేయని విధం గా పడుగు పాడు పంచాయతీ పాలక వర్గం, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ప్రత్యేకంగా చొరవ తీసుకుని అప్పటి డీపీవో ఎం. ధనలక్ష్మి, ఎంపీడీవో శ్రీహరిల చొరవతో ఈ సచివాలయంలో 2.50 లక్షల వ్యయంతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఈ సోలార్ సహకారంతో ఒక చెత్త బండిని కూడా ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పంచాయతీ పరిధిలో ఒక సోలార్ భారీ లైట్‌కు శ్రీకారం చుట్టారు. ఈ విధంగా విద్యుత్ పొదుపు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణంలో మెరుగ్గా వ్యవహరించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పూర్తిస్థాయిలో బాటలు వేయడంతో రాష్ట్ర స్థాయిలోనే ఈ పడుగుపాడు పంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు ఆదివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కోవూరు ఎమ్మె ల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడి , ఏఎంసీ చైర్మన్ రాధాకష్ణారెడ్డిలు పంచాయతీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్ , పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. పడుగుపాడు పంచాయతీకి రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం పట్ల తనకెంతో గర్వంగా




## గడపగడప మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే సతీమణి



**బిట్రగుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి సతీమణి రామిరెడ్డిఆదిలక్ష్మి ఎమ్మెల్యేతో పాటు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదా రులకు అందజేశారు. సుమారు గంట పాటు ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యేతో పాటు పంపిణీ చేయడం పాతబిట్రగుంటలో చర్చనీయాంశమైంది. గ్రామంలోని నేతలకు, మండల స్థాయి నేతలకు, అధికారులకు ఎమ్మెల్యే స్వయంగా ఆయన సతీమణిని పరిచయం చేయడం కొసమెరుపు.

# ముఖ్యమంత్రి ఏ పథకం చేపట్టినా అది ఒక చరిత్ర

**కోవూరు,డిసెంబరు 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజానీకం , రైతులు ప్రతి ఒక్కరూ బాగుండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఒక చరిత్ర అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ జగనన్న భూహక్కు-భూసర్వేకు సంబంధించి ఐదు గ్రామాల్లో సర్వేపూర్తి చేసుకున్న రైతులకు ఆదివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చేపట్టని విధంగా వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భూములకు సంబంధించి రీ సర్వేను చేపట్టి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారన్నారు. ప్రధానంగా ప్రతి గ్రామంలో భూములకు సంబంధించి సరిహద్దు, సర్వేకు సంబంధించిన సమస్యలు అధికంగా ఉన్నాయని, గతంలో ముఖ్యమంత్రి చేపట్టిన పాదయాత్రలో అనేక మంది రైతులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతుల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా డ్రోన్‌ల ద్వారా ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టి ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. మొత్తం కోవూరు మండలంలోని 10 గ్రామాలకు సంబంధించి ఆరు గ్రామాల్లో ఈ సర్వే పూర్తికావడం జరిగిందన్నారు. 7081 ఎకరాలను సర్వేచేసి 1720 మంది రైతులకు ఈ హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఇటువంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసిం హులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, రమణారెడ్డి,విజయమ్మ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, రాజగోపాల్, తహసీల్దార ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, చిరంజీవి, అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.



### శ్రీధర్‌రెడ్డి చేసింది శూన్యం

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా..అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు డిసెంబర్ 18, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఆ నియోజకవరంలో ఒక విగ్రహం లాగా కొలువు తీరాడే తప్ప ఆయన అభివృద్ధి చేసిన పాపాన పోలేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్‌లో డైకస్‌రోడ్డు సెంటర్‌లోని ఎస్టీ కాలనీల్లో రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షుడు నావూరి.శైలేంద్రబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. అనంతరం జగన్ చేస్తున్న అరాచకపాలన గురించి వివరించి, అందరి చేత మిస్‌కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డికి పదవి తప్ప రూరల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధిలు చేయలేదని, టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని మరీ పరిష్కరించి, ప్రజలకు సమస్యలనేవే లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారస్తులు, కార్మికులు ఎవరు ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో సంక్షేమం పక్కన పెడితే పూర్తిగా రక్షణ కరువైందన్నారు. అన్నం పెట్టే రైతు సంతోషంగా లేదని, గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిన్న మాచర్లలో బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో వైసీపీ గూండాలు ఆయనపై దాడి చేసి, ఆయన ఇల్లు, కారును కాల్చేసి బైకులు ధ్వంసం చేసి, టీడీపీ కార్యాలయానికి కూడా నిప్పు పెట్టారన్నారు. ఆయనపై దాడి చేసిందే కాక తిరిగి ఆయనపైనే 307 కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వైసీపీ నాయకులు పోలీసులను పక్కన పెట్టుకునే దాడులు చేస్తున్నారని ఆరోపించారు. తాను కార్యక్రమానికి వచ్చేసరికి ఇక్కడ పోలీసులు ఉండడంతో తనపై కూడా శ్రీధర్‌రెడ్డి స్కెచ్ వేశాడని అనుకున్నానని అబ్దుల్ హేళన చేశారు. షాపింగు మాళ్ళు, హోటళ్ళ ప్రారంభోత్సవాలు చేసుకుంటూ హీరోయిన్లతో ఫోటోలు దిగుతూ ఏదో నగరాన్ని అభివృద్ధి చేసినట్లు నటిస్తున్నాడని మండిపడ్డారు. శంఖుస్థాపనకి ఒకటి, మధ్యలో ఒకటి ప్రారంభోత్సవానికి ఒకటి, ఇలా ప్రతి దానికి ప్రారంభోత్సవాలు చేయడం తప్ప అభివృద్ధి ఏమి చేశాడో చూపించాలని సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో తాము శిలాఫలకాలు వేసుకుని ఉంటే నగరంలో మూడు నుండి నాలుగు వేల శిలాఫలకాలు ఉండేవన్నారు. రూ.20లక్షల అభివృద్ధి పనిని కూడా నాలుగు భాగాలుగా చేసి నాలుగు కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, నాలుగు శిలాఫలకాలు వేసుకుంటున్నాడని ఆరోపించాడు. శ్రీధర్‌రెడ్డి చేసే డ్రామాలు శాంతి దూత వేషాలు మొత్తం కనికట్టు అని ప్రజలకి తెలుసన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేదని తమ తమ బిడ్డలను తామే జాగ్రత్తగా చూసుకోవాలని, రక్షణ కల్పించు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి జన్ని.రమణయ్య,పనబాక.భూ లక్ష్మి, పెంచల్‌నాయుడు,నెల్లూరు.శ్రీని వాసులునా యుడు, జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్,ఒంటే రు.శ్రీనివాసులు, తోట.సునీల్, అఫ్జల్, మున్నా, సుఫియాన్, సుమియా, అమ్ములు, అక్బర్, చిన్నయ్య, చెంచయ్య, రసూల్, శశి, నాగేశ్వర్, కమల్, సత్తార్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎ-వన్ డాన్స్ అకాడమి రాష్ట్ర స్థాయి నృత్యపోటీలు




**బుచ్చి డిసెంబర్ 18 ప్రబాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రాచూరు సోమయ్య కళ్యాణ మండపంలో ఎ-వన్ డాన్స్ అకాడమి వారి రాష్ట్ర స్థాయి నృత్యపోటీలు కోలహలంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అమరావతి కృష్ణారెడ్డి, బుల్లితెర నటులు చెర్ల సప్నరెడ్డి,సిహెచ్ రమేష్, ప్రముఖ హాస్యనటులు హరిబాబు, లయన్స్ క్లబ్ అద్యక్షులు సప్తగిరి వెంకటేశ్వర్లు,బిజెపి సీనియర్‌నాయకులు ఇనుగూరుబాలయ్య , క్యూట్ స్టార్ ఇంగ్లీషుమీడియం స్కూల్ కరస్పాండెంట్ వాణి,శ్రీవాణిస్కూల్ కరస్పాండెంట్ విజయ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతు ఎ-వన్ డాన్స్ అకాడమి వారు రాష్టసాయిలో నృత్యపోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు లోకేష్ని ఆయన అభినందించారు.కళాకారులను ప్రోత్సహించాలని,కళలను ప్రోత్సహించాలని ఆయన కోరారు.దేవుళ్ల రూపాలను సైతం చూపించిన వారు కళాకారులను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో 60 సోలో డాన్సర్లు,6 గ్రూప్ డాన్స్‌లు పాల్గొన్నాయి.విజేతలైన వారికి అతిధులు బహుమతి ప్రధానం చేశారు. భవిష్యత్తులో ఎ-వన్ డాన్స్ అకాడమి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అతిధులు కోరారు.ఈకార యక్రమంలో పలుపాఠశాలల విద్యార్థులు,కరస్పాండెంట్స్,టీచర్లుపాల్గొన్నారు.




# అరాచక పాలనకు చరమగీతం



**వింజమూరు,డిసెంబర్18ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వింజమూరు మండలంలోని జనార్ధనపురం, చాకలికొండ , బత్తినవారిపల్లి, గోళ్ళవారిపల్లి, కాటేపల్లి గ్రామాల్లో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ ఈరాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . బొల్లినేని , కంభంలు ప్రతి గ్రామంలో ప్రజలతో ఆప్యాయతగా పలుకరిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పాలనను వివరిస్తూ ముందుకు సాగారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎలాంటి హింసాత్మకం కానీ, అరాచకం కానీ లేకుండా అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఒక్కసారి అవకాశం కోరి రాష్ట్రంలో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్ళలో తెలుగుదేశంపార్టీని రాష్ట్రంలో లేకుండా చేసేందుకు టిడిపి నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతుల్ని చేస్తూ ,అక్రమ కేసులు పెడుతూ పోలీసుల మాటున పాలన చేస్తున్నారన్నారు. అభివృద్ధి రాష్ట్రంలో మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. మళ్ళీ రామరాజ్యం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు . రాష్ట్రంలో ప్రజలందరూ ఆలోచించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సహకరించాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు . రాష్ట్రంలో టిడిపి నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదే ఖర్మ కార్యక్రమం జరగకుండా చూసేందుకు ఈ ప్రభుత్వం దాడులకు తెగబడుతుందన్నారు. ఇందుకు నిదర్శనం మాచర్లలో తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడమే అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలకు తగిన బుద్ధి చెప్పే రోజు త్వరలో ఉందన్నారు. కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెంలో దళితుల భూమిని కబ్జా చేస్తే అక్కడ దళితులు ధర్నా చేస్తే మేకపాటి పోలీసులకు ఫోన్ చేసి బాధితుడిని కటకటాల్లో వేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. నియోజకవర్గంలో ప్రతి చోటా ఇలాంటి చర్యలు నిత్యకృత్యమయ్యాయని ప్రజలు సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చాల్లా వెంకటేశ్వర్లు, దంతులూరి వెంకటేశ్వర్లు, యన్నం రామచంద్రారెడ్డి, యారం కృష్ణయ్య, చల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి , కూనల వెంకటేశ్వర్లు , గడ్డం రమణారెడ్డి , గణపం సుదర్శన్‌రెడ్డి, ఎంఎస్‌నాయుడు, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు , హుసేన్ నాయుడు, గుత్తా వెంకటేశ్వర్లు , యు. వెంకటేశ్వర్లు , వేణు , ఇతర నాయకులు పాల్గొన్నారు .

## అర్హులందరికీ పక్కా గృహాలు - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**చేజర్ల, డిసెంబర్18ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు మంజూరు చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన నెర్నూరు పంచాయతీలోని గడపగడపకు తిరిగి ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి ఏమేర లబ్ధి కలిగిందో తెలియజేసే ధృవపత్రాలను అందజేయడంతోపాటు వారి సమస్యలను తెలుసుకున్నారు . ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఆత్మకూరు నియోజకవర్గం నుడా పరిధిలోకి వచ్చిందని 15వేల పక్కాగృహాలను జనవరి నుంచి నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులే నేరుగా ముందుకు వచ్చి కట్టుకోవాలని ఒకవేళ లబ్ధిదారులు నిర్మించుకునేందుకు కష్టమని భావిస్తే తామే ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులను కల్పిస్తూ నాడు-నేడు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నూతన విద్యా విధానానికి కూడా శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. సిబిఎస్ సిలబస్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని చర్యలు చేపట్టారన్నారు . పేదలకు మేలుచేసే ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వమన్నారు. సామాన్య ప్రజల కష్టాలను గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి సోమవారం సమీక్షా సమావేశం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు టీమ్‌లుగా విడిపోయి గడపగడపకు తిరిగి ప్రభుత్వ పరిపాలనపై అభిప్రాయాన్ని తెలుసుకోవడంతోపాటు సమస్యలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.విజయలలిత, వ్యవసాయాధికారి వి.శశిధర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ, ఎపిఎం సుజన, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు , జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సంగటి రామ కృష్ణారెడ్డి, వెన్నపూస పెంచలరెడ్డి, సంగటి పెంచలరెడ్డి, శివరామిరెడ్డి, పలుకూరు శ్రీనాథ్‌రెడ్డి, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, చేజర్ల పిఎసిఎస్ చైర్మెన్ బూదళ్ళ వీరరాఘవరెడ్డి , నెల్లూరు పార్లమెంటరీ ప్రతినిధి పూనూరు రాంమనోహర్‌రెడ్డి, వైసిపి నాయకులు తేళ్ళ శేఖర్‌రెడ్డి, పోలంరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉడతా హాజరత్తయ్య, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటిఫర్ రైట్ లీడర్ పై అవగాహన సదస్సు



**నెల్లూరు,డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్దానిక ఏనుగు సుందరరామిరెడ్డి కళ్యాణమండపంలో ఓట్‌ఫర్ రైట్ లీడర్ అనే అంశంపై యువతకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు రాష్ట్ర, దేశ రాజకీయాలు బాగుండాలంటే యువత ఓటు హకు ్కను వినియోగించుకోవాలన్నారు. అలాగే ఓటు హక్కు లేని వారు ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. నేటి యువతే రేపటి దేశ అభివృది ్ధకి మూలం అనే వివేకనందునుని ఆక్షాం క మేరకు యవత పాటుపడాలని కోరారు. సరైన స మయంలో స్పందించలేని నాయకత్వం కూడా దం డగేనన్నారు. రా ష్ట్రంలో వైకాపా పాలనలో విద్యా, వ్యాపార, చిరు వ్యాపారులు, చేతి వృత్తుల నిర్వాహ కులు అందరూ అన్నీ విదాల ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి మన అభివృద్ది కుంటు పడిన సమయంలో కూడా నాయకులు స్పందించకపోవటం దారుణమన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించిన జగన్ ముఖ్య మంత్రి అయిననాటినుండి చేసింది సూన్యమన్నారు. అడగని సంక్షేమాన్ని చేపడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. యువతకుఉ ద్యోగాలు లేక, కూలీలకు పనులు లేక వలసలు వెల్ల వలిసిన దుర్భర స్ధితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. పెట్రో,డీజిల్, గ్యాస్, వంటి నిత్యావసరాలు ధరలు నానాటికి పెరిగి సామాన్యునికి చుక్కలు చూపిస్తున్నాయన్నారు. ఎదిరించిన వారిని అక్రమంగా అరెస్టు చేయటం, వారిని హింసలకు గురిచేయటం, వంటి వాటితో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక ్తంచేశారు. దీనిని ఎదిరించి రాష్ట్రంలో సుపరిపాల అందించే సత్తా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కే ఉందని స్పష్టంచేశారు. నిస్వార్ధ సేవకునిగా ఆయన ప్రజలకు చేస్తున్న సేవ స్ఫూర్తిదాయకమన్నారు. ఇటువంటి నాయకులను ఎన్నుకుంటే రాష్ట్రంతోపాటూ ప్రజలు కూడా సుభిక్షంగా ఉంటారని తెలిపారు. యువత తమ అధినేత గుర్తించి ఆలోచించి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం యువత అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూసల మల్లేశ్వరారవు, ప్రశాంత్‌గౌడ్, వెంకట్,శివ, కంధర్,అమీన్, షాజహాన్, ఇంతియాజ్, రాజా, సుబ్బు, కృష్ణవేణి, సుజాత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త-పొడిచెత్త పైన అవగాహన




**బుచ్చి డిసెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సచివాలయం -5 పరిధిలోని ఆదివారం తడిచెత్త- పొడిచెత్త,ప్లాస్టిక్ నిషేదం పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ,కమీషనర్‌చంద్రశేఖర్‌రెడ్డి పాల్గోన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలు తడిచెత్త-పొడిచెత్తనువేరువేరుగా ఇవ్వాలని ఆయన సూచించారు.డ్రైనేజి కాలువలలో ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ బాటిల్స్ వంటివి,చెత్తపదార్దాలువేయవద్దని ఆయన సూచించారు.స్వచ్చబుచ్చిరెడ్డిపాళెంగా మన నగరపాలక పంచాయితీని తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ కృపాకరం,సచివాలయ సిబ్బంది,మున్సిఫల్ సిబ్బంది తదితరులున్నారు.

## ఆదరణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు



**బిట్రగుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కొండాపురం మండలం ఆదిమూర్తిపురం సెంట్ జోసఫ్ హైస్కూలు విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైసవ గీతాలతో అనాధ బాలలను ఆకట్టుకునే విధంగా అలరించారు.ఈ కార్యక్రమంలో రెవ.డాక్టర్ విల్సన్‌బాబు, ప్రిన్సిపాల్ సిస్టర్ రాయ్ ఇమ్మక్యూరేట్, ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి టివిఎస్ ట్రస్ట్ నిత్యావసర వస్తువులు వితరణ

**కావలి రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త** టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి మండలం తాళ్ళపాళెం గ్రామంలోని ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలోని పేద విద్యార్థులకు ఆదివారం నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ట్రస్ట్‌ను 2019 సంవత్సరంలో ప్రారంభించినప్పుడు ఈ ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి బియ్యం, పండ్లు, నిత్యావసర వస్తువులు, ఆహారం అందజేయడం జరిగిందన్నారు. మరలా ఈ ఆదరణ కేంద్రం అభ్యర్దన మేరకు విద్యార్థుల పోషణ నిమిత్తం ఈ రోజు నిత్యావసర వస్తువులు అందజేశామన్నారు. బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు తమ ట్రస్ట్ తరపున మా నాన్న పేరు మీద వితరణ చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ట్రస్ట్ స్థాపించిన నాటి నుంచి నిరంతరంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. కొవిడ్-19 విపత్కర పరిస్థితులలో కూడా వలస కార్మికులకు భోజన సదుపాయం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర నిర్వాహకులు సిస్టర్ జెస్సీ, ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి హరనాథ్, బీస్ అధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసరావు, కొండాపురం మండలం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వై.రమణయ్య, ట్రస్ట్ సభ్యులు దామిశెట్టి సురేంద్రబాబు, గాదిరెడ్డి మురళీకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దిగిపోవాలి.. రాష్ట్రం బాగుపడాలి



**గుడ్లూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం దిగిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందని జనిగర్ల నాగరాజు అన్నారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గుడ్లూరు మండలంలోని స్వర్ణాజీపురం గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాని న్ ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు పడుతున్న కష్టలు, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా జనిగర్ల మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు, ఇతర చార్జీలు పెరుగుదల, నిరుద్యోగం, అభివృద్ధి, వెనుకబడిన వర్గాలకు రుణాలు, గిట్టుబాటు ధరలు ఇంకా పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యంపై స్థానికులకు వివరించారు.రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి మార్గంలో పయనించాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెదించాల్సిందేనన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుడి చేత్తో పది రూపాయలు పంచి, ఎడమ చేత్తో వంద రూపాయాలు లాగేసుకుంటున్నారని విమర్శించారు. మూడున్నర సంవత్సరాలుగా బీసీల కోసం రవ్వంతైనా మేలు చేయని ముఖ్యమంత్రి హఠాత్తుగా బీసీల జపం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను పట్టించుకోలేదని, ఆ పార్టీకి బీసీలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బీసీలంతా తమ తడాఖా ఎంటో జగన్‌కు చూపిస్తారని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాకు నాగేశ్వరరావు, చీర్ల మాలకొండయ్య, క్లస్టర్ ఇంఛార్జీ క్లస్టర్ ఇంఛార్జీ ఉమ్మనేని సుబ్బారావు, బబ్బూరి నాగేశ్వరరావు, పువ్వాడి వేణుగోపాల్, మేకపోతుల రాఘవయ్య, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, కొత్తపేట గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల కొండయ్య, సింగమనేని బ్రహ్మయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 19 నుండి గణిత ప్రదర్శన శాల



**బుచ్చి డిసెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్‌జయంతి ,జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఈనెల 19 వ తేది సోమవారం నుండి గణిత ప్రదర్శన శాలను ప్రారంభిస్తున్నట్లు కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ తెలిపారు. తమ పాఠశాలలో స్కూల్ మ్యాథ్స్‌ల్యాబ్‌లో 45 వేల రూపాయాలు విలువైన 13 వందల గణిత క్లస్టర్ ్స ఉన్నాయనిఆయన చెప్పారు. అలాగే గణితశాస్త్ర నమూనాల ప్రదర్శించడం జరుగుతుందని వివరించారు. 20 వ తేది విద్యార్థులకుమాద్స్ టాలెంట్ టెస్ట్ 21 వ తేది మాద్ ్స ఎగ్జిబిషన్,22 వ తేది విద్యార్దులకు బహుమతి ప్రధానం జరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులు పురప్రముఖులు, గణితాబిలాషులు, పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు. మాద్స్ టీచర్స్ సురేఖ,గిరిజ తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు ఆకలి తీర్చడం ఎంతైనా అభినందనీయం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** ఆడంబరాలకు తావ్వివకుండా ముఖ్యమైన వేడుకలను పురస్కరించుకొని పేదలకు కడుపు నిండా భోజనం పెట్టి ఆకలి తీర్చడం ఎంతో పుణ్యమని, ఎంతైనా అభినందనీయమని ఐయంఎ గౌరవాధ్యక్షులు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణ నివాసి కలిగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా పనిచేస్తున్న ఒట్టూరు శ్రీనివాసులు మనవడు లిషన్‌రామ్ అన్న ప్రాసనం సందర్భంగా ఆదివారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు చికెన్ బిర్యానీ, గుడ్లు, అరటపండ్లతో రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. పేదలకు ఆకలి తీర్చడంలో ఎంతో తృప్తి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, లిఖిత, జాన్సీ, సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలు




**మర్రిపాడు,డిసెంబర్18 ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం చుంచులూరు జాతీయరహదారిపై ఉన్న పీటర్స్ మెమోరియల్ చర్స్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఎడ్నమ్మ మెమోరియల్ చర్చ్ ఆధ్వర్యంలో దాతలు ఎడ్వర్డ్, సుధీర్‌బాబు ఆర్థిక సాయంతో దుప్పట్లు, పాస్టర్ వెంగన్న సహకారంతో చీరలు విశ్వాసకులకు అందించారు. ఈసందర్భంగా పాస్టర్ వెంగన్న మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలన్నారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారని ధర్మంకోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందన్నారు. సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచిపెట్టలేదన్నారు. క్రీస్తు అందించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి ప్రపంచశాంతికి సర్వ మానవాళి సౌభ్రాతృత్వానికిపాటుపడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## 60 మంది వృద్దులకు 60 వేలు విలువ చేసే బియ్యం, సరుకులు



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో ఆదివారం 60 మంది వృద్దులకు 60 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలోని ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి స్వాతి దంపతులు ముఖ్యఅతిధులుగా పాల్గొని పేదలకు ఈ సరుకులను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విశ్వోదయ, జవహర్ భారతి , ఇంజనీరింగ్ కళాశాలల విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి పేరు మీద వృద్దుల్ని ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. పేదరిక నిర్మూలనకు విద్యాసంస్థల్ని స్థాపించిన విద్యాదాత,సేవామూర్తి డాక్టర్ డిఆర్ అని కొనియాడారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. సేవాసమితి, డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ విద్యా ప్రదాత డిఆర్ సేవలను, విశ్వోదయ ఆశయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, సభ్యులు రామకృష్ణ, అమరావతి, యామిని, సతీష్‌సింగ్, జవహర్ భారతి విద్యార్థులు పాల్గొన్నారు.

## మరియాపురం చర్చికి మైకుసెట్టు బహుకరణ



**సీతారామపురం డిసెంబర్ 18 ప్రభాతవార్త** మండలంలోని చిన్ననాగంపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న మరియాపురం చర్చికిమైకిసెట్టును సర్పంచ్ యనగల రామచంద్రారెడ్డి బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. చిన్ననాగంపల్లినుండి మేళతాళలతో ఉరేగింపుగా చర్చివరకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిచినకొండారెడ్డి,ఎం మాలకొండలయ్య,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## మాచర్లలో వైసిపి గూండాల అరాచకం అమానుషం !



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** మాచర్లలో వైసిపి గూండాల అరాచకం అమానుషమని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ఖండిస్తూ ధ్వజమెత్తారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర పార్టీ మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కత్తి ఆదిశేషయ్య, పార్టీ బిసి సెల్ పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ యాదవ్, రైతు అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, ఎస్టీ సెల్ అధ్యక్షులు చలంచర్ల రాజా, ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి అధ్యక్షులు శాంతికుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షులు అమరజ్యోతి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి పద్మ, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి శివ, నాయకులు మంచాల ప్రసాద్, మల్లి రమణయ్య, నేలపాటి మాల్యాద్రి, హరీష్, గోసు రవియాదవ్, నాగేశ్వరరావు, మనోహర్, గొట్టిపాటి రాము, వేణు, నన్నే సాహెబ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాకరంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జ్ జూలగంటి బ్రహ్మారెడ్డి నిర్వహించారన్నారు. అసూయతో వైసిపి గూండాలు టిడిపి కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, మోటార్‌బైక్‌లు, కార్లపై దాడులు నిర్వహించడం దారుణమన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీసే విధంగా వైసిపి గూండాల అరాచకాలు విపరీతంగా మారాయన్నారు. వీరికి పోలీసులు సహకరించడం నీచమైన చర్య అన్నారు. స్థానిక శాసనసభ్యులు రామకృష్ణ అండ చూసుకొని దాడి చేసిన వైసిపిలోని తురక కిషోర్ వర్గానికి బుద్దిచెబుతామని హెచ్చరికలు చేశారు. ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం మంచిపద్దతి కాదన్నారు. మాచర్లలో వైసిపి గూండాల అరాచకం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత ఈ రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయిందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో సియం జగన్‌రెడ్డికి ప్రజలు బుద్దిచెబుతారని హెచ్చరికలు చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధన సమావేశం



**అల్లూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన సమావేశాన్ని ఆదివారం బోర్డు స్కూలు ఆవరణలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హైకోర్టు న్యాయవాది కలిచేటి వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దళిత జాతికి చేసిన కృషిని కొనియాడుతూ భారత రాజ్యాంగ గొప్పతనాన్ని, అంబేద్కర్ రచించిన విధానాన్ని తెలిపారు. అంటరానితనాన్ని రూపుమాపిన మహామేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో అందరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాల్మన్‌రాజు, వి.శ్రీనివాసులు, డి.పోలయ్య, పి.సుధాకర్, యం.నరేంద్ర, డి.మాల్యాద్రి, ఎన్.యాదగిరి, వి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి



సైదాపురం, **డిసెంబరు 18 ప్రభాతవార్త** మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికి తిరుగుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ పరిపాలనలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు కొందూరు సుబ్రహ్మణ్యంరాజు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు నలమాల వెంకటేశ్వర్లురెడ్డి, లింగనపాళెం సర్పంచు ఎల్లంరాజు నరసరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్, వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిన రమేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు దయాకర్‌రెడ్డి, ఆవుల కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవుల దశయ్య, పూసా వెంకటేశ్వర్లు, ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ వెంకటరమణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం

**అల్లూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త** అల్లూరులోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరధరామిరెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి అల్లూరు మండలంలోని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విచ్చేశారు. కిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.శ్రీనివాసరాజు, డాక్టర్ లక్ష్మిదుర్గా, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శశిభరత్‌కుమార్‌లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ట్రస్ట్ వైద్యులు డాక్టర్ జెట్టి రమేష్, ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి, పెంచలబాబు, సుబ్బరామిరెడ్డి, కిమ్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పాతబిట్రగుంటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా



**బిట్రగుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంట గ్రామంలో వంటేరు చినబాబు ల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. పాతబిట్ర గుంట గ్రామంలో ఆయన 68వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చే యగా గ్రామస్తులు తమ గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకున్న తర్వాత ఇంటర్ వంటి కోర్సులు అభ్యసించాలంటే కావలిలో కానీ, నెల్లూరులో కానీ పిల్లలను చేర్చాల్సి వస్తుందని ఆయన దృష్టికి తెచ్చారు. పాతబిట్రగుంటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే పాతబిట్రగుంట, కొండబిట్రగుంట, ముంగమూరు, గౌరవరం చుట్టుపక్కల పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా వుంటుందని ఆయనకు తెలియజేయగా ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు భవనాల కొరత కూడా లేదని ఈ విషయాన్ని సంబంధిత మంత్రి ద్వారా ఏర్పాటు చేసే విషయమై పరిశీలిస్తామన్నారు. కొందరు రైతులు తమకు ఇంకా ధాన్యం బకాయిలు ప్రభుత్వం నుంచి రాలేదని మరలా కూడా ఈ సంవత్సరం వరి పంట సాగు చేసేందుకు ఇబ్బందులు వున్నాయని ఆయన దృష్టికి తేగా నియోజకవర్గంలోని రైతులకు ధాన్యం బకాయిలు గురించి వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతుల పరంగా చుక్కల భూములు వుండే వారి ఇబ్బందులు కూడా తొలగిపోయి నూతన సంవత్సరంలో శుభవార్త వింటారన్నారు. గడిచిన మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి గడగడగపకు వెళ్లి వివరించారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, వైసిపి నేత కర్తం సురేంద్రరెడ్డి, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్యతో పాటు పలు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ కామాక్షయ్యను సన్మానించిన దర్శిబాలు



**బుచ్చి డిసెంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని చెన్నూరురోడ్డులో అనన్యడయోబిటిక్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ కామక్షయ్యకు వ్యాపారవేత్త దర్శిబాల నరసింహరావు శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దర్శి బాలు మాట్లాడుతు డాక్టర్ కామక్షయ్య వైద్యంపట్ల అవగాహన మంచి అవగాహనకలిగిన డాక్టర్ అని ఆయన అభినందించారు. ఆయన లైయన్స్‌క్లబ్ కార్యక్రమాలలో కూడా పాల్గొని ప్రజలకు సేవలు అందించారని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో పలువురు ఉద్యోగస్తులు, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి పరిపాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శం



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలు ఇతర రాష్ట్రాల కు ఆదర్శంగా మారిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పడుగు పాడు పంచాయతీ పరిధిలోని భవాని నగర్, క్లబ్ రోడ్డు , తదితర ప్రాంతాల్లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల్లో అపూర్వ స్పందన ఉందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 43 సచివాలయాల పరిధిలో 43750 గడపలకు వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ఈ పథకానికి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి బిత్తర పోయి ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రిపైనా అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. కేవలం వారి ఉనికి కాపాడుకునేందుకే విమర్శలు చేస్తున్నారే తప్ప ఇంకేమీ కాదన్నారు. ఈ నెల 21న జరిగే ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అట్టహాసంగా జరిపేలా నాయకులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా మహిళలకు ఆటల పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఈ నెల 21వ తేది రాష్ట్రంలోని 5 లక్షల మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులకు 5 లక్షల ట్యాబ్‌లు పంపిణీ చేయాలని ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమా వేశంలో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికే నాడు -నేడు పథకం ద్వానా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. దీనితో పాటు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా బలవర్థకమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, రమణారెడ్డి, విజయమ్మ, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, రాజగోపాల్, తహ సీల్దార ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌రమణయ్య, జల జీవన్‌మిషన్ చైర్మన్‌భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, చిరంజీవి, అంజ న్‌రావు, తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే చే చెక్కు పంపిణీ

**చేజర్ల, డిసెంబర్18ప్రభాతవార్త:** మండలంలోని ఎస్సీ, ఎస్టీ ప్లానింగ్ సబ్ కమిటీ నిధులను లబ్ధిదారులకు సోమవారం మధ్యాహ్నం చేజర్ల సంఘమిత్ర కారా ్యలయంలో అందజేయనున్నట్లు ఎపిఎం సుజన పేర్కొ న్నా రు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఈ చెక్కును ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల సభ్యులు కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె తెలిపారు.

## 4 వందల మంది పేదలకు దుప్పట్లు పంపిణి



**బుచ్చి డిసెంబర్ 18 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘంలోని ఎమ్.ఎమ్. ఫంక్ష న్‌హాల్‌లో సియోన్ బాప్టిస్ట్ చర్చి కార్యవర్గఆద్వర్యంలో " మంచి సమరయుని పరిచర్య " కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంఘం చైర్మెన్ టి జా న్‌రెడ్డి సుజనమ్మ, 4వందలమం ది పేదలకు సంఘ కాపరి బ్రదర్ రాజేష్ ఆద్వర్యంలో దేవుని వాక్యము అందించారు. బోజనం, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వాక్యం పరిచర్య అందించుటకు ప్రత్యేకాధితిదిగా పాల్గొన్నరెవ. దానం థియోఫిలస్ నెల్లూరు వారు మాట్లాడుతు లూకా 10:34 అతనిని చూచి అతనిమీద జాలిపడి, దగ్గరకు పోయి నూనెయు ద్రాక్షరసమును పోసి అతని గాయములను కట్టి తన వాహనము మీద ఎక్కించి యొక పూటకూళ్ళవాని యింటికితీసుకొని పోయి అతనిని పరామర్శించిను, దివ్యవాక్యాను సారం పేదలకోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 2 లక్షలు వితరణ



**పడుగుపాడు(కోవూరు), డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో వివిధ రకాల వ్యాధిగ్రస్తులు, ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు , ఇంటి బేస్‌మెంట్‌లు సక్రమంగా నిర్మిం చుకోలేని కుటుంబాలకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు అండగా నిలిచింది. వారి జీవితాల్లో వెలుగులు నింపేలా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చొరవ తీసుకోవడం పట్ల వారి హృదయాలు ఆనందంతో ఉప్పొంగిపోయాయి. ఆదివారం జరిగిన ఒ ప్రత్యేక కార ్యక్రమంలో పడుగుపాడు సర్పంచ్ సీహెచ్ లక్ష్మీనారాయణ తీవ్రమైన వ్యాధితో బాధపడుతుంటే ఆయనకు ఒక లక్ష రూపాయలు, అదే గ్రామానికి చెందిన సీహెచ్ సుశీలమ్మకు 20 వేలు, ఏ. తనూజకు 20 వేలు, వలంటీర్ క్రాంతి కుమార్ 20 వేలు, ఎస్‌కే మల్లికకు 20 వేలు, మరో ఇద్దరికి చెరో 10 వేలు చొప్పున ట్రస్టు ద్వారా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సంద ర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సియం జగన్ జన్మదినానికి భారీగా రక్తదాన శిబిరాలు



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదిన రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా భారీ స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఆరుమళ్ల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో ఆదివారం ఆయన రక్తదాన శిబిరాల ఏర్పాట్లపై వాలంటీర్లతో సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 21వ తేదిన నూతన రక్తదాతల నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో రక్తదాన శిబిరాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నూతన జిల్లాలో ఆధునిక వసతులతో రెడ్‌క్రాస్ రక్త కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రక్తం కొరత కారణంగా ఏ ఒక్కరు చనిపోకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. రక్త సేకరణలో, యువతను రెడ్‌క్రాస్ ఉద్యమంలో భాగస్వామ్యం కల్పించడంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలలో కావలి రెడ్‌క్రాస్ శాఖ రాష్ట్రంలోని ఉప శాఖలకంటే ప్రథమ స్థానంలో వుందని అందుకు కారకులైన పాలకమండలిని ప్రత్యేకంగా అభినందనిస్తున్నానని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్‌లో త్వరలో తలస్సిమియా సెంటర్, హోమ్ నర్సింగ్ తదితర సేవా పథకాలను కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఇటీవల అత్యధిక సంఖ్యలో రక్తదాన శిబిరం నిర్వహించిన టీం సేవియర్స్‌కు ఆయన ట్రోఫీని బహు కరించారు. అనంతరం కావలి రక్త కేంద్రానికి రెడ్‌క్రాస్ జాతీయ శాఖ సమకూర్చిన నూతన రక్తనిధి పరి కరాలను కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డితో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ బెజవాడ రవికుమార్, దాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారపరెడ్డి, యం.పార్వతీశంకర్, డాక్టర్ రేవంత్‌కుమార్, డాక్టర్ రమ్య, ప్రణీత్, హర్ష, వినీల్, కీర్తి, సౌందర్య, రమణ సుందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి కోసం అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టి రైతుల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వారి కుమారుడు దినేష్‌రెడ్డిలు రైతుల సమస్యల గూర్చి మాట్లాడడం వారికి తగదన్నారు. వారికి ఏం తెలుసని రైతులపై మాట్లాడుతున్నారో తమకు అర్థం కావడంలేదన్నారు. గత రాజశేఖర్‌రెడ్డి ప్రభుత ్వంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తానంటే అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దీనిపై మాట్లాడుతూ ఆ వైర్లలో విద్యుత్ ఉండదని, అది కేవలం గుడ్డలు ఆరేసు కోవడానికి మాత్రమే ఉపయోగపడుతాయని చెప్పిన మాటలు పోలంరెడ్డి మర్చిపోతే ఎలాగన్నారు. అదేవి ధంగా వ్యవసాయ దండగని చంద్రబాబు చెప్తే .. వ్యవసాయం పండగని రాజశేఖర్‌రెడ్డి నిరూపించారన్నారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో అనేక వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి రైతుల గుండెల్లో నిలిచిపోయారన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు ముంగిటికే ఎరువులు, క్రిమిసంహాకర మందులు విత్తనాలు అందించడమే కాకుండా ఒక అగ్రికల్చరల్ బీఎస్‌సీ చదివిన వీఏఏను ఆర్‌బీకేలో ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయపరంగా ఏమైనా సమస్యలు వస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడమే కాకుండా అవసరమైతే విజయవాడలోని కాల్ సెంటర్ ద్వారా ఆ సమస్యకు తగు పరి ష్కారం చూపేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. ఇటీవల కురిసిన తుపాను కారణంగా నారుమ డులు, నార్లు దెబ్బతింటే 80 శాతం సబ్సిడీతో విత్తనాలను రైతులకు అందించేలా ముఖ్యమంత్రి యుద్ధప్రా తిపదికన ఆదేశాలిచ్చారన్నారు. ప్రస్తుతం రైతులకు 9గంటల పాటు విద్యుత్‌ను పగటి పూటే నిరంతరాయంగా అందిస్తున్నారన్నారు. సున్నా వడ్డీకే రుణాలు ఇన్‌పుట్ సబ్సిడీ సైతం ఏ సీజన్‌లో పండిన ప ంటకు ఆ సీజన్‌లోనే అందజేసిన ఘనత తమ ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తుందే తప్ప రైతులపై ప్రేమ ఉండి కాదన్నారు. గత ప్రభుత్వంలో 8846 కోట్లు విద్యుత్ బకాయిలు ఉంటే దానిని సైతం జగన్‌మోహన్‌రెడ్డి చెల్లించలేదా అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోకుండా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆయన తనయుడు దినేష్‌రెడి లు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృ ష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్ర సాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డిలు ఉన్నారు.

## 175 సీట్లకు 175 సీట్లు వచ్చేవిధంగా కృషి చేయాలి



**ఉదయగిరి డిసెంబర్ 18 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని వైసిపి క్యాంపు కార్యలయంలో ఎమ్మెల్మేమేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారిని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే కాలంలో ఉదయగిరి నియోజకవర్గంలోనివైసిపి కార్యకర్తలు, వైసిపి నాయకులు పార్టీ బలోపేతానికి ఏవిధమైన దిశానిర్దాశాలు నిర్ణయించుకోవాలోఎమ్మెల్యేతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకు తీసుకొని వెళ్లడంతో 76 శాతం సాధించినట్లు సిఎం జగన్ కితాబు ఇచ్చారని తెలిపారు. అదే విధంగా ముందు, ముందు రోజులలో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటు ప్రజాసమస్యలనుఎప్పటికిప్పుడు పరిష్కరిస్తు రాబోయే రోజులలో 175 సీట్లకు గాను 175 సీట్లు గెలిపించుకునే విధంగాఅందరు సమిష్టిగా కృషి చేసి ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించుతామనితెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, జిల్లా వక్స్‌బోర్డుఅధ్యక్షులు గడియాల్సి యజ్దాని, తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరుపల్లిలో ఇంటింటికి భగవద్గీత



**కలువాయి డిసెంబర్ 18 ప్రభాతవార్త** మండలంలోని కనుపూరపల్లి గ్రామంలో కలువాయ హిందుధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలోఆదివారం ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోనిశ్రీమాతమ్మతల్లి దేవస్థానం, రామాలయం నుండి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగాభగవద్గీత ప్రాశస్త్యాన్ని ప్రతికుటుంబానికి సమితి సభ్యులు తెలియజేశారు. గ్రామంలో దాదాపు 90 కుటుంబాల వారికి భగవద్గీత గ్రంధాలతోపాటు హిందుధర్మ పరిరక్షణ సమితి కరపత్రాలు, స్టికర్లను అం దించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా సభ్యులు తెలి పారుసభ్యులు మల్లికార్జున, ప్రసన్నకుమార్, జీవి రమణయ్య, సోమిశెట్టిమహేష్, మోదు శ్రీనివాసు లు, కోటే శ్వరరావు, చల్లానవీన్‌కుమార్, మాతాజిపద్మ, బాబు, నరేష్, నల్లిబోయినపవన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జలదంకిలో వైభవంగా అయ్యప్పపడిపూజ



**జలదంకి, డిశంబర్18, ప్రభాతవార్త:** మణికంఠుడి నామస్మరణతో జలదంకి పులకరించింది. శబరిగిరీషుడే పరవశించేలా వందలాదిమంది అయ్యప్పమాలధారణ భక్తులు పడిపూజనిర్వ హించారు. స్వామియేశ రణమయ్యప్పాఅంటూ పూజాప్రాంగణమంతా మారుమ్రోగింది. ఆదివారం స్తానిక జానకిరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు రామచంద్రారెడ్డి ,రాజశేఖ రరెడ్డి, రామిరెడ్డి, తాతిరెడ్డిలు ముందుండి నడిపించిన పదహారమెట్లపూజకు అంబళంను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ముందుగా గణపతి, సుబ్రమణ్యస్వామి, అక్కీదేవి పూజలను ఆలయ ప్రధాన అర్చకులు సతీష్‌శర్మ సాంప్రదాయబద్దంగా చేసి భక్తులను పరవశింపజేశారు. అనంతరం శరణుఘోషతో ఆప్రాంతం మారుమ్రో గింది. స్వాములు ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు అందరిని తన్మయత్నంలో తేలియాడేలా చేశాయి. పడి వెలి గించిన అనంతరం ఎరిమేలి నృత్యంతో స్వాములు కదంతొక్కారు. స్వామియే శరణమయ్యప్ప, అంటు లయబ ద్దంగా కదిలారు. అనంతరం సహకరించిన దాతలకు సత్కారాలు చేశారు. మద్యాహ్నం సమయంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈదైవకార్యాన్ని తిలకించేందుకు మండలం నలుమూలలనుంచి భక్తులు తరలిరావడంతో గ్రామం ఆధ్యాత్మిక శోభన సంతరించుకుంది. అంతకుముందు శనివారం రాత్రి స్వామివారి గ్రామోత్సవం కన్నులపిండుగగా సాగింది. హరిహర సుతుడు, అయ్యప్ప, గణపతిదేవుడు, మురుగన్‌దేవుడి విగ్రహాలను అందంగా అలంకరించి ఉత్సవం ముందు బాణాసంచాపేలుళ్ళు, మేళతాళా లు, డప్పువాయి ద్యాలు, డి.జె సౌండ్ల మద్య భక్తులు ఎరిమేలివేస్తూ ముందుకు కదిలిన వైనం ఎంతో ఆకట్టుకుంది. ప్రతి గడపముందు స్వామివారికి కాయాకర్పూరం సమర్పించి భక్తులు అయ్యన్ అయ్యప్పదేవుడి కృపకు పాత్రులై నారు. చిన్నారులు జ్యోతులు చేబూని శరణాలు చెప్పిన విధం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తంమీద ప్రతిఏడాది మాదిరి గ్రామంలో అయ్యప్పమాలధారులు కార్తీకమాసారంభంనుంచి ఈనెలాఖరున శబరికొండకు తరలేంతవరకు సందడితో అందరిని అనందింపజేయడం ప్రత్యేకతను చాటుకుంటుంది.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలి



**కొడవలూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త:** టీడీపీ అధికారంలోకి రావాలి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలి అని కొడవలూరు మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, కొడవలూరు గ్రామ పంచాయితీలోని ఎన్టీఆర్ గిరిజన కాలనీ నందు ఆదివారం ' ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి ' కార్యక్రమాని టీడీపీ మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం లో గత 4 సంవత్సరాల నుండి జరుగుతున్న వైసీపీ పాలన అరాచకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, కోవూరు నియో జకవర్గం నుంచి యువనేత కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని శాసన సభ్యులుగా గెలిపించాలని ఉద్దేశంతో ఇంటింటికి తిరగడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్ పట్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన కలిగి ఉండాలి



**సైదాపురం, డిసెంబరు 18, పభాతవార్త:** మండలంలోని సస్పెక్ట్ షీట్, రౌడీ సీట్ ఉన్న వారు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సైదా పురం ఎస్ఐ ఉమా శంకర్ హెచ్చ రించారు. స్థానిక పోలీ సు స్టేషన్‌లో ఆది వారం రౌడీషీ టర్లకు, సస్పె క్టలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసంద ర్భంగా ఆ యన మా ట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అ వాం ఛనీయ సంఘ టన లుజరగకుండా సత్ప్ర వర్తన కలిగిఉండా లని, లేనివక్షంలోచ ర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు


వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031